# అనగనగా ఒక పెళ్ళాం

## ఫిటింగ్ మాస్టర్స్

చూస్తానే చూస్తా... కనీసం మొగుణ్ణే అనైనా ఆలోచించకుండా నన్నంతమాటంటావా? నీకున్న బ్యాంకు బ్యాలెన్స్ ఆ ఇల్లూ ఆ నగలూ చూసుకునేగదా అంత అహంకారం.

వస్తుంది! ఆరోజు వస్తుంది అది నే కళ్ళారా చూసి ఆనందించే రోజు వస్తుంది అన్నాడు పాపారావు పళ్ళుబిగించి పెళ్ళాంతో!

పాపారావు పెళ్ళాం వీడియోలో, సిల్కుస్మిత నటించిన "సంగమం" డబ్బింగ్ సినిమాచూస్తూ మొగుణ్ణే గడ్డిపరకలా తీసిపారేస్తూ.

ఏ రోజంట వచ్చేది, గంటనుంచి చూస్తున్న మీక్కాదు చెప్పేది. ఇవాళ ఆపార్టీకి ఎళ్ళడానిక్కీల్లేదూ అంటే లేదు అంతే.

అసలు ఏరోజూ వచ్చేది దమ్ముంటే చెప్పండి ముందు అంది గీరగా, కాలుమీద కాలేస్కుని మొగుడికేసి తీవిగా చూస్తూ

ఏ రోజా! నీకున్న ఆస్థి ఐశ్వర్యం అంతా హరించుకుపోయి గుడిమెట్లమీద పక్షవాతంతో కాలూ చెయ్యి పడిపోయి మూలకూర్చున్న నిన్ను ఊరుక్క నన్ను నాకుతుంటే కొట్టడానిక్కి చెయ్యిరాక నిస్సహాయురాలివై చూస్తుంటే అదే సమయానిక్కి నేను నారెండో పెళ్ళాంతో దర్జాగా రిక్షాలో కూర్చుని అదే వీధిలోంచి సినిమాకి వెళ్తూ నిన్ను చూసి చంకలుగుద్దుకునే రోజు వస్తుందే వస్తుంది అంటూ విసురుగా రోడ్డు మీదికి పోయాడు.

పాపారావు విచారంగా అలా నడుస్తున్నాడేగానీ తనబుర్ర బుర్రలో లేదు. ఒక్కసారిగా గతం గుర్తుకొచ్చింది.

తను దీన్ని పెళ్ళి చేస్కుని ఎంత పొరపాటు చేశాడు,ఎన్ని రకాలుగా ఏడిపించేస్తుంది.

ఈ దరిద్రపు ముండని పెళ్ళి చేసుకున్నాక ఒక్కనాడైనా సుకపడ్డాడా అసలు. ఛీ ఛీ! ఆస్తున్న దానిని పెళ్ళిచేస్కుని ఎంత పొరపాటు చేశాడు. పెళ్ళాన్నా పెళ్ళామన్నానిదో బోల్డు కట్నంతో ఆస్తితో రావాలనీ అనుకున్నాడేగానీ, ఈ ముండని చేస్కున్నాకే తెల్సింది. మొగుడికి సుఖాన్నిచ్చేదీ శాంతి నిచ్చేదీ పెళ్ళాం ఆస్థి ఐశ్వర్యం కాదనీ, పెళ్ళాని కుండాల్సింది వినయ విధేయతలు భర్తంటే గౌరం అదేనని ఇపుడు తెల్సింది!

క్షణక్షణానికీ పాపారావులో కసి పెరిగి పోతుంది. అసలు తను ఎన్ని సంబంధాలు చూశాడు. నిజం చెప్పాలంటే తను మొట్టమొదట నూరేడు పల్లిలో చూసిన సంబంధం తాలూకూ అమ్మాయి ఎంత బాగుందని, కానీ ఏం లాభం! ఆ పిల్లకు ఆస్థిలేదూ కట్నం ఇవ్వలేదని వదిలేశాడు.

ఆ తరువాత మరో సంబంధం బాగా ఆస్థిపరులూ కట్నకానుకలూ అవీ ఇవ్వగలరంటే వెళ్ళిచూశాడు.

పిల్ల పొడుగంటే తన హైటుకు సరిపోతుందనుకుని మరీ వెళ్ళాడు. చూశాకా తెల్సింది ఆ అమ్మాయి కాళ్ళు పొట్టె నడ్డినుండి మెడదాకా విపరీతమైన పొడుగు. జిరాఫీలా ఇదేం పెర్సనాలిటీరా బాబూ అనుకుంటుంటే సంబంధం చెప్పిన మధ్యవర్తి ఇదిగో పాపారావు చీరగడితే ఆ తేడా తెలుస్తుందిగానీ, అదీ మేక్సీ వేసుకుంటే పెద్దగా తెలీదయ్యా, పైనుంచి క్రిందిదాకా ఒకేలా కనబడ్తుంది అన్నాడు.

డబ్బుకి కక్కుర్తిపడి దాన్నే చేసుకుందామనుకున్నాడు.

కానీ ఇంతలో దానికంటే ఆస్తేమవుతుందని పొట్టముందుకు పిర్రలు మరీ వెనక్కుపోయిన దీన్ని చేస్కోవాల్సివచ్చింది

దీనమ్మ ఎపుడు చూసినా కడుపుతున్నట్లే వుంటుంది. కానీ పెళ్ళై పదేళ్ళయినా ఒక్కసారీ కడుపురాలేదు. ఛీఛీ దీన్ని చేసుకున్నాకా పూర్తిగా ఫ్రీడం పోయింది.

ఓ సిగరెట్టు కాల్చాలన్నా దీని పర్మిషన్, ఓ సినిమాకి వెళ్ళాలన్నా పర్మిషన్, అసలు తనకిష్టమైన తిండితిని ఎన్నాళ్ళైంది. దీని కిష్టమైన దేదో అది వండుకుని మిగిలినవి నాకు పెడుతుంది. పోనీ హోటల్లో తిందామంటే తనజీతం పూర్తిగా లాగేస్కుని రోజుకు పావలా ఇస్తుంది. పాకెట్ మనీగా ఆ పావలాని కొబ్బరిబిళ్ళ కూడారాదు కర్మ., గట్టిగా దెబ్బలాడితే చస్తానని బెదిరింపులొకటి.

అసలు ఈ ముండ ఎవడితో నన్నా లేచిపోతే బాగుండును పీడా విరగడ అవుతుంది అనుకున్నాడు. మళ్ళీ తనలో తనే ఆ దీన్ని ఏ వెధవ భరించగలడు తను తప్ప, దీనికి ఏదో మార్గం ఆలోచించాలి అనుకున్నాడు. అలా నడుస్తూనే రిక్షాలో ముచ్చటగా కూర్చుని వెళ్తున్న ఓ జంటని చూస్తూ దీని అహంకారం తగలెయ్యా సినిమాకి వెళ్తే రిక్షాలో సీటుపై తను కూర్చుని తనని మటుకు క్రింద కూర్చోపెడ్తుందా చూస్తా దీని అంతు చూస్తా




అనుకున్నాడు, అసలు ఏమూగదాన్నో గుడ్డిదాన్నో చేస్కునుంటే బాగుండేది ఈ ముండ పోరుండేది గాదు.

మర్నాడు ఆఫీసులో తన పని చూస్కుంటున్న పాపారావు ఎందుకో తలెత్తి పక్కసీట్లో టైపు చేస్తున్న "దుర్గ"కేసి చూసి అనుకున్నాడు 'ప్' రావు ఇంటికిరాగానే వ్యాపారం చేద్దామని అనేసింది. పాపారావు మారుమాట్లాడకుండా వెంటనే ఆమెకున్న పూర్తి బంగారు నగలూ ఆ ఇల్లూ అన్నీ కలిపి "బ్యాంకులో" తాకట్టుపెట్టి సగం డబ్బు "షేర్లు"లోనూ మిగతా సగం సినిమా డిస్ట్రిబ్యూషన్‌లోనూ పెట్టుబడి పెట్టించాడు. మరో ఆరు నెల్లకి తను పెట్టుబడి పెట్టిన కంపెనీ తాలూకు షేర్లు పూర్తిగా డౌనైపోయి సగం ఆస్థి, డిస్ట్రిబ్యూషన్‌కి తీసుకున్న సినిమా కాస్తా అట్టర్ ఫ్లాప్ అయ్యి మిగతాసగం ఆస్థి తుడుచుకుపోయాయి. దాంతో ఇల్లూ బంగారం బ్యాంక్ వాళ్ళు లాక్కుని వేలం

కథ, కార్టూన్లు: వాణీ సుబ్రహ్మణ్యం



ఎంత చక్కగా వుంటుంది. పాపం కట్నం ఇచ్చు కునే స్తోమతలేకే గదా ముప్పై ఏళ్ళుపైన బడ్తున్న పెళ్ళి పెటాకులూ లేక అలాగే వుండిపోయింది. అంత చక్కటి చదువూ అంత అందం వుండి మాత్రం ఏం లాభం.

కనీసం ఇలాంటి వాళ్ళను చూసైనా తెలుసు కోరు తనపెళ్ళం లాంటి వాళ్ళు మొగుడంటే వున్నవిలువ...

అసలు పెళ్ళన్నా, భర్తన్నా, ఆ విలువ ముప్పై యేళ్ళు పైబడిన తరువాత పెళ్ళిచేసుకున్నవాళ్ళకే తెలుస్తుంది.

అంతేగాని తన పెళ్ళాంలాగా పెద్ద మనిషవ్వ గానే పెళ్ళైపోతే పెళ్ళివిలువ ఆ మొగుడి విలువ ఏం తెలుస్తాయి.

వెంటనే ఓ నిర్ణయానికి వచ్చినవాడిలా సీటు లోంచి లేచి దుర్గగారూ ఓసారి అలా కేంటిన్ కి వస్తారా కాఫీతాగుదాం అని తీసుకెళ్ళి తన మనసు లోని మాట బైట పెట్టాడు.

పాపారావు చెప్పిందంతా విన్న దుర్గ జాలిగా చూస్తూ.....,

చూడండి పాపారావుగారూ మీరు మీ భార్య గయ్యాళి తనాన్కి విసిగి పోయి అలా అంటున్నా రుగానీ, ఓసారి పెళ్ళయ్యాక వన్నేకాదు ఎవర్నైనా పరే మళ్ళీ పెళ్ళి చేస్కోవడం నేరం గదా! నేనో సలహా చెప్తా మీ ఆవిడకి ఆస్తివుందనే గదా అహంకా రం. అందుకే గదా మిమ్మల్ని అలా ట్రీట్ చేస్తుం ది. దానికొకటే మార్గం మీరు పెళ్ళాం తాలూకు ఆస్తిగాదు మెడలో కనీసం మంగళసూత్రం కూడా లేకుండా గౌరికేయండి. ఆ దెబ్బతో ఆటోమేటి గ్గా అహంకారం పోయి పూర్తిగా మారిపోతుంది.

దానికూడా నేనే ఓ మార్గం చెపుతాను అని చెప్తుంది

ఆ రోజు సాయంత్రం పాపారావు ఆఫీసునుండి ఇంటికెళ్తూ వెళ్తూ బస్టాండులో చిలక జోస్యంవా డిని పిలిచి చేతిలో పది రూపాయలు పెట్టి తన ఇంటి ఎడ్రస్ వివరాలు రాసిచ్చి మరునాడు పుదయ మే తను ఆఫీసుకెళ్ళాక వాడు తన భార్యతో ఏంచెప్పాలో వివరంగా చెప్పి పనయ్యాకా మరో పదిరూపాయలిస్తానన్నాడు.

పాపారావు చెప్పినట్టుగానే వాడు పాపారావు భార్యకి చిలకజోస్యం చెప్పాడు. ఆమెది గొప్ప జాతకమనీ బహుదొడ్డ వ్యాపారస్థురాలయ్యే లక్షణా లున్నాయని తనుగానీ వ్యాపారాల్లో పెట్టుబడి పెడ్తే ఇప్పుడున్నదానికి వెయ్యింతలు సంపాదిస్తుందని చెప్పివెళ్ళాడు. ఆ దెబ్బతో పాపారావు పెళ్ళాం ఒక్కసారిగా ఊహల్లోకి వెళ్ళిపోయింది., ''పండం టి కాపురం'' సినిమాలో ''జమున''లా నల్ల కళ్ళ జోడు పెట్టుకుని కారులోంచి కుక్కతోసహా దిగు తున్నట్లుగా ఊహించుకుంది. ఇంగేముంది పాపా వేయగా మిగిలిన డబ్బులతో భార్యాభర్తలిద్దరూ ''తిరుపతి'' వెళ్ళొచ్చారు.

ఇపుడు అద్దింటిలో పాపారావు భార్య, పాపారా వుకు నచ్చిన కూరలే వండిపెడుతూ భర్త చెప్పిన ట్టుగా వింటూ నిజమైన భార్యలా వుంది. ఇపుడు పాపారావుకు తనభార్య పొట్టముందుకు పిర్రలు కూ ఉన్న అందంగానే కనబడ్తాంది.

పాలంకి.ఎస్. అందిస్తున్న
వసంతవిజయం
మినీ సీరియల్
అతి త్వరలో ప్రారంభం